క్లుప్తంగా

వైఎస్ జగన్‌కు ఆహ్వానం



మాజీ సీఎం వైఎస్ జగన్‌ను తన కుమార్తె పెళ్లికి ఆహ్వానిస్తున్న కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి

పామిడి: హైదరాబాద్‌లోని నివాసంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గురువారం కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ ఎల్. శోభారాణి, మధుసూధన్‌రెడ్డి తన చిన్న కుమార్తె పెళ్లికి రావాలంటూ జగన్‌కు శుభలేఖ అందజేశారు.

అవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే..



గుత్తిలో మాట్లాడుతున్న ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి

గుత్తి: తిరుపతి తొక్కిసలాటలో ఏడుగురు భక్తులు మృతి చెందిన ఘటనపై వైఎస్సార్ సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. గుత్తిలో ఆయన గురువారం ఐటీ వింగ్ సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడారు. తిరుపతిలో భక్తులు మృతి చెందడానికి ప్రధాన కారణం భద్రతా వైఫల్యమేనన్నారు. భారీ భద్రత, రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం, టీటీడీ నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. అందుకు ఏడు మంది భక్తులు బలయ్యారన్నారు. ఇవి ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనన్నారు. సినిమా ఈవెంట్లకు ఇచ్చిన భద్రత కూడా తిరుపతిలో భక్తులకు ఇవ్వడం లేదన్నారు. ప్రతి విషయాన్ని కూటమి నాయకులు గత ప్రభుత్వాన్ని విమర్శించడం తప్పా చేసేది ఏమీ లేదన్నారు. టీటీడీ చైర్మన్ నైతిక బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐటీ వింగ్ సభ్యులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, హరినాథ్, తేజేశ్వర్, సుధాకర్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ



పీహెచ్ వర్కర్లకు చీరలు అందజేస్తున్న చైర్‌పర్సన్ భవాని, తహసీల్దార్ రమాదేవి

గుంతకల్లుటౌన్: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణ సుందరీకరణకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య మహిళా కార్మికులు 150 మందికి మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. గురువారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్‌లో మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొలక బాలరామాంజినేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని, తహసీల్దార్ రమాదేవి, వన్‌టౌన్ సీఐ మనోహర్ హాజరై పీహెచ్ వర్కర్లకు చీరలను అందజేశారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ, రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథరామ్, జిల్లా అధ్యక్షుడు మహదేవ్, జగ్గిలి రమేష్, మహిళా విభాగం కార్యదర్శి పుష్పాంజలి తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు పూర్తి

తాడిపత్రి అర్బన్/గుంతకల్లు/శింగనమల/పామిడి/బుక్కరాయసముద్రం: తాడిపత్రి పట్టణంలోని ప్రాచీన దేవాలయమైన చింతల వేంకటరమణ స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లను పూర్తి చేశారు. ఆలయాన్ని రంగు రంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో అలంకరించారు. ఇప్పటికే ఆలయంలో భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. గురువారం తెల్లవారుజామున చింతల వేంకటరమణస్వామికి ఏకాంత పూజలు చేస్తారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ భక్తులను దర్శనానికి అనుమతించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 8.30 నిమిషాలకు గ్రామోత్సవం ఉంటుందన్నారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకూ భజన, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇద్దరు సీఐలు, ఎస్‌ఐలు, ఎనిమిది మంది ఏఎస్‌ఐలుతో పాటు 50 కానిస్టేబుళ్లను బందోబస్తుకు వినియోగిస్తున్నట్లు అర్బన్ సీఐ సాయిప్రసాద్ తెలిపారు.



తాడిపత్రిలో పుష్పాలంకరణలో చింతలరాయుడి ఆలయం

- గుంతకల్లు పట్టణంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు భాస్కర్‌రంగయ్య, నారాయణస్వామి తెలిపారు. గురువారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనానికి అశేషంగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలతో పాటు పోలీసుల పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామన్నారు. శుక్రవారం ఉదయం 7 గంటల తరువాతనే భక్తులకు సర్వదర్శన ఏర్పాట్లు చేశామని, అంతకంటే ముందు ఎవ్వరూ రావొద్దని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కోశాధికారి సుధాకర్‌గుప్త, సభ్యులు జయంతి వెంకట్, ప్రవీణ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.
- శింగనమలలోని లక్ష్మీ చెన్నకేశవాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఆలయంలోని ఉత్తర , దక్షిణ ద్వార తలుపులు తెరవనున్నారు.
- పామిడి పట్టణంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయాలను శోభాయానంగా అలంకరించారు. అందులో భాగంగా స్థానిక తగ్గుదేవాలయంలోని అనంత గజగరుడ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలోని శ్రీదేవి, భూదేవి సమేత దేవతామూర్తుల విగ్రహాలను శోభాయానంగా అలంకరించారు.
- బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయం, వేంకటరమణ స్వామి దేవాలయంలో వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు చేశారు.



తాడిపత్రిలో అలంకరణ కోసం పుష్పాలను సిద్ధం చేస్తున్న మహిళలు



తాడిపత్రిలో భక్తులకు పంపిణీ చేసేందుకు లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేస్తున్న దృశ్యం



గుంతకల్లులో వైకుంఠ ఏకాదశి కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



శింగనమలలోని చెన్నకేశవస్వామి

చీనీకాయలకు బహిరంగ వేలం వేయాలి

గార్లదిన్నె: అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ కాయలకు బహిరంగ వేలం వేయాలని పండ్లతోటల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం గార్లదిన్నె వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో చీనీ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో చర్చా కార్యక్రమం నిర్వ హించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణితోపాటు ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా పండ్ల తోటల రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో చీనీ ప్రాసెసింగ్ యూనిట్ తీసుకు రావడం రైతులకు సంతోషకరమన్నారు. చీనీ రైతులు వ్యాపారస్తుల చేతిలో మోసపోతున్నారన్నారు.ఒక టన్ను చీనీకాయలకు మూడు క్వింటాళ్ల చీనీ కాయలు సూట్ తీసుకుంటున్నారన్నారు. అనంతపురం మార్కెట్‌కు సీజన్‌లో రోజూ 1000 టన్నులు కాయలు వస్తాయని, ఈనాం పేరుతో దోపిడీ జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఈనాం వ్యవస్థను ఎత్తివేసి, బహిరంగ వేలం వేయాలని కోరారు. జిల్లా ఉనద్యానశాఖ అధికారి నరషింహరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామ హేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రత్నకుమార్, ఎంపీడీడీ యోగా నందరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్య దర్శి శివారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపీ ఫుడ్ ప్రోసెసింగ్ సీఈఓ గద్దం శేఖర్ బాబు

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

గార్లదిన్నె: ప్రభుత్వం వెంటనే రైతులకు పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించాలని రాయలసీమ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సంక్రాంతి కానుకగా ఉచితంగా సరుకులు అందజేయాలన్నారు. గార్లదిన్నె నుంచి కోటంక సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం వరకూ తారు రోడ్డు నిర్మించాలన్నారు. వ్యవసాయ మోటార్లకు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రంను ఎమ్మెల్యేకు అందజేశారు. కార్యక్రమంలో రాయల సీమ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, తాతిరెడ్డి, రామాంజనేయులు, తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులపై సర్పంచ్‌ల ఆగ్రహం

గుత్తి రూరల్: గ్రామాల్లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని పలుసార్లు ఫిర్యాదు చేసినా ఏపీఎస్పీడీసీఎల్ విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి ఆధ్వర్యంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలు అంశాలు చర్చకు వచ్చినప్పుడు విద్యుత్ సమస్యలపై సర్పంచ్‌లు గురుమస్తాన్, మజ్జిగ గోపాల్ అధికారుల తీరుపై నిలదీశారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని పరిష్కరించాలని సిబ్బందికి చెబుతున్నా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గుత్తికి గత ఆరు నెలలుగా ట్రాన్స్‌కో ఏఈని నియమించలేదన్నారు. ఏడీఈ సాయిశంకర్‌కు ఫోన్ చేస్తే సాకులు చెబుతున్నారని సిబ్బంది గ్రామాల వైపు కన్నెత్తి చూ డటం లేదన్నారు. ఎంపీడీఓ ప్రభాకర్‌నాయక్, తహసీల్దార్ ఓబులేసు, వైస్ ఎంపీపీ తిరుపాలమ్మ, సీడీపీఓ ఢిల్లేశ్వరి, ఈఓఆర్డీ శివాజీరెడ్డి, ఏఓ ముస్తాక్ అహ్మద్, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్ ఏఈలు మల్లేష్‌నాయక్, అశ్విని, సూర్యనారాయణ, సర్పంచ్‌లు లహరిరెడ్డి, లావణ్య, రమేష్‌బాబు, చిన్న ఆంజనేయులు, అప్పా వెంకటేష్, ఎంపీటీసీ చిన్నవీరన్నగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ విశాలాక్షి

పెద్దవడుగూరు: మండలంలోని చిత్రచేడు, గుత్తి అనంతపురం, తెలికి తదితర గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి అధికారులు వివరించారు. అనంతరం గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను గురించి తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజా ప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

పామిడి: ప్రభుత్వం కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ విధానాన్ని (సీపీఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఎస్టీయూ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎ.నాగభూషణం డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్సీ ఆవరణంలో ఆ సంఘ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టీచర్లకు 12వ పీఆర్‌సీని నియమించి మధ్యంతర భృతిని తక్షణం మంజూరు చేయాలన్నారు. 2003 డీఎస్సీ ఉపాధాయులకు పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలన్నారు. టీచర్ల సరెండర్ లీవ్ బకాయిల విడుదలతో పాటు డీఏలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. అవసరమైన యాప్‌ల భారంతో పాటు బోధనేతర కార్యక్రమాలను తగ్గించాలన్నారు. అనంతరం ఆ సంఘం మండల అధ్యక్షుడు వై.రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎస్టీయూ నూతన డైరీ, క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శితో పాటు సీనియర్ ఎల్ఎఫ్ఎల్ ఉపాధ్యాయుడు డీ కుళ్లాయప్ప, ఏపీఎంఎస్ ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ రమేష్ ఆవిష్కరించారు. ఎస్టీయూ సభ్యులు పాల్గొన్నారు.

హిందీ పండిట్ శిక్షణ కళాశాలను ప్రారంభించాలి

గుంతకల్లు రూరల్: పట్టణంలోని తిలక్ నగర్‌లో ఉన్న హిందీ పండిట్ శిక్షణ కళాశాలను వెంటనే ప్రారంభించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఏఐవైఎఫ్ నాయకులు స్థానిక బీటీ పక్కీరప్ప భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాయలసీమలో ప్రభుత్వ ఆధీనంలో దక్షిణ భారత హిందీ సభ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో మాత్రమే హిందీ పండితుల శిక్షణ కళాశాల ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 ప్రైవేటు కళాశాలలు ఉన్నప్పటికీ ప్రస్తుతం అవన్నీ మూతపడ్డాయన్నారు.

పొలంలో మోటార్ చోరీ

గుత్తి రూరల్: మండలంలోని అబ్బేదొడ్డి గ్రామ శివారులో శ్రీనివాస్‌రెడ్డి అనే రైతుకు చెందిన చీని తోటలో బుధవారం రాత్రి మోటార్‌ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. వివరాలు.. 16 ఎకరాల్లో ఆయన చీనీ మొక్కలు సాగు చేశాడు. గురువారం ఉదయం మొక్కలకు నీరు పెట్టేందుకు పొలానికి వెళ్లగా విద్యుత్ మోటారు చోరీ జరిగినట్లు గుర్తించాడు. రూ.30 వేలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు. పొలాల్లో తరచూ విద్యుత్ మోటార్లు, తీగలు చోరీకి గురవుతున్నాయని బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

చుక్కలూరు వద్ద దారిదోపిడీ

తాడిపత్రి రూరల్: ఆటోలో వెళుతున్న ఓ మహిళను అడ్డుకుని దారిదోపిడీ చేసిన ఘటన తాడిపత్రిలో సంచలనం రేకెత్తించింది. వివరాలు... తాడిపత్రి సమీపంలోని గన్నెవారిపల్లి కాలనీలో నివాసం ఉంటున్న రేణుక వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం తోటి కూలీలతో కలసి ఆటోలో యుగుడూరుకు పొలం పనుల కోసం బయలుదేరింది. చుక్కలూరు సమీపంలో ప్రయాణిస్తున్న ఆటోను స్కార్పియో వాహనంలో వచ్చిన ముగ్గురు వ్యక్తులు అడ్డుకున్నారు. అనంతరం రేణుకను బలవంతంగా ఎత్తుకెళ్లి ఆమె వద్ద శరీరంపై ఉన్న బంగారు కమ్మలు, చైన్, మాటీలను లాక్కొని పులిప్రొద్దుటూరు వద్ద వదిలి ఉడాయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు సీఐ శివగంగాధరరెడ్డి తెలిపారు. కాగా, విచారణలో బాధితురాలు, నిందితుల మధ్య పాత కక్షలతో పాటు ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని తేలింది.

పొలాల్లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

గుంతకల్లు రూరల్: మండలంలోని కసాపురం సమీప పొలాల్లో గురువారం గుర్తు తెలియని పురుషుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న కసాపురం ఎస్ఐ వెంకటస్వామి అక్కడకు చేరుకుని పరిశీలించారు. కసాపురం గ్రామానికి చెందిన రైతు సోమిరెడ్డి కౌలుకు తీసుకున్న మరో రైతు పొలంలో సాగు చేసిన జొన్న పంట నూర్పిడి కోసం గురువారం యంత్రాన్ని తీసుకువచ్చి పంటకోత పనులు చేపట్టాడు. ఈ క్రమంలో పొలంలో పూర్తిగా కుళ్లిన దశలో పడి ఉన్న పురుషుడి మృతదేహం కనిపించింది. కుక్కలు పీక్కు తినడంతో గుర్తు పట్టేందుకు వీలు లేకుండా ఉంది. వైద్య బృందాన్ని పోలీసులు పిలిపించి అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి వయసు సుమారు 30 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉంటుందని నిర్ధారించారు. 30 రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తమయ్యాయి. నల్ల రంగు తెల్లటి చుక్కలు కలిగిన షార్ట్ (నిక్కర్) ధరించి ఉన్నాడు. వ్యక్తి మిస్సింగ్ కేసులో సంబంధీకులు ఎవరైనా ఉంటే 94409 01865లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

యువకుడి బలవన్మరణం

గుత్తి రూరల్: భార్య వేధింపులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన మేరకు... కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జి.ఎర్రగుడికి చెందిన గుండుసాని శివ(35)కు భార్య, ఓ కుమారుడు ఉన్నారు. బేల్దారి పనులతో కుటుంబాన్ని పోషించుకునేవాడు. కొన్ని నెలలుగా భార్య వరలక్ష్మితో విభేదాలు నెలకొన్నాయి. ఈ క్రమంతో గురువారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పైకప్పునకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువులు ఉరికి వేలాడుతున్న శివను కిందకు దించి గుత్తిలోని ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే శివ మృతి చెందినట్లు నిర్ధారించారు. గుత్తి పోలీసులు కేసు నమోదు చేసి, కర్నూలు జిల్లా జొన్నగిరి పోలీసులకు బదలాయించారు.

వృద్ధురాలిని మోసగించి బంగారం అపహరణ

యాడికి: ఓ వృద్ధురాలిని మోసగించి ఆమె మెడలోని బంగారం గొలుసును దుండగుడు అపహరించుకెళ్లిన యాడికి మండలం చందన గ్రామంలో చోటు చేసుకుంది. వివరాలు.. చందన గ్రామంలో ఈ నెల 14, 15 తేదీల్లో చౌడేశ్వరీ జ్యోతుల ఉత్సవాలు జరగనున్నాయి. ఈ క్రమంలో గ్రామంలోని చాలా మంది ఇళ్లను సుందరంగా ముస్తాబు చేసుకుంటున్నారు. గురువారం మధ్యాహ్నం తపాలా కార్యాలయం సమీపంలో ఒంటరిగా ఉన్న 70 ఏళ్ల వయసున్న నారాయణమ్మను ఓ ఆగంతకుడు కలసి తాను బంగారు, వెండి గొలుసులకు మెరుగు పెడతానని చెప్పాడు. గ్రామంలో చాలా మంది తమ వద్ద ఉన్న పాత నగలకు మెరుగు పట్టించారని నమ్మబలికాడు. దీంతో నారాయణమ్మ తన మెడలోని 2 తులాల బంగారు గొలుసు తీసి మెరుగు పట్టాలని దుండగుడికి ఇచ్చింది. ఆమె కంటి ముందే ఓ గిన్నెలోకి గొలుసు వేసి పసుపు రంగు ద్రావకం కలిపాడు. అనంతరం గొలుసు బయటకు తీసి బ్రష్ చేసి, కడిగిన తర్వాత ఆమె దృష్టి ఏమారుస్తూ ఓ గిన్నెలోకి నకిలీ బంగారం గొలుసు వేసి ఓ గంట ఆగిన తర్వాత తీయాలని సూచించి, తన ఫీజు రూ.100 వసూలు చేసుకుని వెళ్లిపోయాడు. గంట తర్వాత ఇరుగు పొరుగు వారితో తాను బంగారు గొలుసుకు మెరుగు పెట్టించానని, బాగుందో లేదో చెప్పాలంటూ నారాయణమ్మ చూపించింది. చూసిన వారంతా అది గిల్టు నగ అని తెలపడంతో వృద్ధురాలి వేదనకు అంతులేకుండా పోయింది. విషయం తెలుసుకున్న సచివాలయ మహిళా పోలీసు జీవిత అక్కడకు చేరుకుని ఆరా తీశారు. సాయంత్రం నారాయణమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.



రోదిస్తున్న వృద్ధురాలు నారాయణమ్మ

పెళ్లయి ఏడాది.. భార్య ఆత్మహత్య

- భర్త సైతం ఆత్మహత్యాయత్నం
- మొళకాల్మూరు వద్ద సంఘటన
- దంపతులు పామిడివాసులు

చెళ్లకెర రూరల్/పామిడి: వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన కర్ణాటకలోని చిత్రదుర్గ జిల్లా మొళకాల్మూర్ తాలూకా గిరిజయ్యనహట్టిలో జరిగింది. వివరాలు.. అనంతపురం జిల్లా పామిడి మండలం పి.కొత్తపల్లి గ్రామానికి చెందిన ప్రవళిక, సుదర్శన్‌రెడ్డికి ఏడాది క్రితం పెళ్లైంది. జీవనోపాధి కోసం మొళకాల్మూర్ వద్ద కాపురం పెట్టారు. అక్కడే ఓ ప్రైవేట్ కంపెనీలో సుదర్శన్‌రెడ్డి పని చేసేవాడు. ఈ క్రమంలో ఈ నెల 7న ప్రవళిక ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఆమె తల్లిదండ్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో గిరిజయ్యనహట్టికి చేరుకున్నారు. భర్త మరింత కట్నం తేవాలని రోజూ భార్యను హింసించేవాడని ఆమె తల్లిదండ్రులు దామోదర్‌రెడ్డి, రంగమ్మ ఆరోపించారు. ఈ క్రమంలోనే తమ కుమార్తెను హత్య చేసి ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించారంటూ విలపించారు. భర్త సుదర్శన్‌రెడ్డి, అత్తమామలు శివారెడ్డి, రాజేశ్వరిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాలతో భయాందోళనకు గురైన సుదర్శన్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో అతనిని ఆస్పత్రిలో చేర్పించారు. కాగా, ప్రవళిక మృతదేహాన్ని గురువారం పి.కొత్తపల్లికి తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.



సుదర్శన్‌రెడ్డి, ప్రవళిక (ఫైల్)

క్యాలెండర్ ఆవిష్కరణ

గుంతకల్లుటౌన్: కుర్ని నేసే సేవాసంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గురువారం మహేంద్రస్ట్రీట్ శివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కుర్ని సంఘం అధ్యక్షుడు అనప బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కులపెద్దలు క్యాలెండర్‌లను ఆవిష్కరించి కులస్తులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు ప్రసాద్, వెంకటేష్, కోశాధికారి రాజశేఖర్, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా షేక్ ఫాతిమా జయంతి

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని మెయిన్ బజారులో గురువారం భారత దేశ మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామాజిక అభ్యుదయ వాదులు జీఎం బాషా, వరదరాజులు, కేఎం రంగనాయకులు, గద్దల మస్తానప్ప, జలీల్, అక్బర్ సాబ్ తదితరులు ఫాతిమా చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళుర్పించారు.

చదువుతోనే మెరుగైన జీవితం

గుంతకల్లు రూరల్: చదువుతోనే మెరుగైన జీవితం సాధ్యమని, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జానకి సూచించారు. స్థానిక దోనిముక్కల రోడ్డులోని కేజీబీవీలో 40 మంది పదో తరగతి విద్యార్థులకు గురువారం ఆమె ఎస్ఎస్‌సీ మోడల్ పేపర్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఎంఈఓలు మస్తాన్‌రావు, సుబ్బరాయుడు, కేజీబీవీ ఎస్ఓ మెహముదా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కార్మికులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి'

గుత్తి: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో గురువారం మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా నమస్తే పథకాన్ని ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ సెప్టిక్ ట్యాంకు శుభ్రం చేసే కార్మికులు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వల్ల బీమా సదుపాయం వర్తించడంతో పాటు అనేక ప్రయోజనాలు సమకూరుతాయన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ బాషా, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతిని జయప్రదం చేయండి



మాట్లాడుతున్న లక్ష్మీదేవి

గుత్తి: స్వాతంత్య్ర సమరయోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతి వేడుకలను ఈ నెల 11న ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని సూర్యవంశ వడియా రాజుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ బంగ్లాలో గురువారం ఆమె సంఘం సభ్యులతో కలసి విలేకరులతో మాట్లాడారు. 11న ఉదయం పది గంటలకు జయంతి వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. వడ్డే కుల బాంధవులు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడుచిరంజీవి, ధర్మాపురం సర్పంచు చంద్ర, నాయకులు రామాంజనేయులు, వెంక టేష్, నాగరాజు, రాజు,రమేష్, శ్రీనివాసులు, హనుమంతు, రంగ, వీరాంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుడిపై దాడి

తాడిపత్రి రూరల్: పట్టణ సమీపంలోని అనంతపురం బైపాస్ రోడ్డులో బుధవారం రాత్రి పనులు చేస్తున్న మెగా కంపెనీకి చెందిన కార్మికుడిపై దాడి చేశారని అప్‌గ్రేడ్ సీఐ శివగంగాధర్‌రెడ్డి గురువారం తెలిపారు. రోడ్డు పనులు చేస్తున్న ఆయనపై బైక్‌లో నలుగురు వ్యక్తులు వచ్చి దాడి చేశారన్నారు. అతడి నుంచి సెల్ ఫోన్ తీసుకెళ్లారన్నారు. గాయపడిన బాధితుడిని ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

బుక్కరాయసముద్రం: కూటమి ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకోవడంలో ఘోరంగా విఫలమైందని సీపీఐ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు జములయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటమయ్య విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులు పర్యటించారు. ఎన్నికలకు ముందు రైతులకు పథకాలు అందిస్తామని నమ్మించి, అధికారంలోకి వచ్చాక చంద్రబాబు రైతులను నట్టేట ముంచారన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లికార్జున, నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి నారాయణస్వామి, రాము, రామక్రిష్ణ, శ్రీనివాసులు, రామాంజనేయులు పాల్గొన్నారు.

నామినీ వీఆర్‌ఏలను పర్మినెంట్ చేయాలి



మాట్లాడుతున్న వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఓబులేసు

శింగనమల: జిల్లాలో నామినీ వీఆర్‌ఏలుగా పని చేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు ఓబులేసు డిమాండ్ చేశారు. శింగనమల తహసీల్దార్ కార్యాలయంలోని సమావేశ భవనంలో వీఆర్‌ఏల జిల్లా సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 20 ఏళ్లుగా నామినీ వీఆర్‌ఏలుగా చాలా మంది పని చేస్తున్నారన్నారు. వీరిలో అర్హత ఉన్నవారికి వీఆర్‌ఓలుగా, వాచ్‌మెన్‌లుగా, రికార్డు అసిస్టెంట్లుగా, అటెండర్లుగా నియమించాలన్నారు. సమావేశంలో వీఆర్‌ఏల సంఘం ప్రధాన కార్యదర్శి నాగరాజు, మండల నాయకులు రామాంజనేయులు, ధనుంజయ, శ్రీనివాసులు, మౌలాలీ పాల్గొన్నారు.

ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్

గుత్తి హెచ్.ఓ. 8-876-ఎటిపి మెయిన్ రోడ్డు, గుత్తి - 515401, అనంతపురం జిల్లా.

అనుబంధం - 4 (రూల్ 8(1) స్వాధీనత ప్రకటన (స్థిరాస్థుల కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్-2002 లోని రూల్-3 తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా దిగువ ఇచ్చిన రుణ మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.

నెం.	రుణం నెం.	రుణగ్రహీత పేరు	ఆస్తి షెడ్యూలు	డిమాండ్ ప్రకటన 13(2) తేది	బకాయి మొత్తము చార్జీలు అదనం
1.	HL-3547	శ్రీ ఎ. లక్ష్మన్న, తండ్రి : ఎ. సుంకన్న, డోర్ నెం. 5/217, తలపకట్ల వీధి, పామిడి-515 775.	చెక్కుబంది : తూర్పు : బాలక్రిష్ణ గారి ఇల్లు; పడమర : చితంబరి గారి ఇల్లు ; ఉత్తరం : రస్తా ;దక్షిణం : ఎ. పంపన్న గారి ఇల్లు; తూ.ప : 15 అ॥ : 04.57 మీ., ఉ-ద : 31 అ॥ : 0.945 మీ., ప్లింత్ ఏరియా : 51.66 చ.గ.లు (లేక) 465 చ.అ.లు, సర్వే నెం. 993/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ. 9,47,384/- చార్జీలు అదనం
2.	HL-3445	శ్రీ యం. శంకర్ ప్రసాద్, తండ్రి : యం. శివయ్య, డోర్ నెం. 1/1655, టీచర్స్ కాలనీ, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : పెద్ద మల్లయ్య గారి ఇల్లు, పడమర : షాషావలి గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : గోవిందస్వామి ఖాళీ స్థలం, తూ-ప : 18 అ॥ : 5.49 మీ., ఉ-ద : 12.50 అ॥ : 3.812 మీ., ప్లింత్ ఏరియా : 55.916 చ.గ.లు (లేక) 1007చ.అ.లు సర్వే నెం. 880/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ. 5,14,546/- చార్జీలు అదనం
3.	HL-3351	శ్రీ డి. గంగన్న, తండ్రి : యస్. వెంకటేష్, డోర్ నెం. 1/1785/బి, మంజు టాకీస్ రోడ్డు, పామిడి-515775	చెక్కుబంది : తూర్పు : వడ్డే శ్రీరాములు ప్లాట్ నెం.16లోని ఇల్లు, పడమర : టి. లక్ష్మణరావు గారి భూమి, ఉత్తరం : 20 అడుగుల రోడ్డు, దక్షిణం : టి. లక్ష్మణరావు గారి ఇల్లు, తూ-ప : 33 అ॥ : 10.065 మీ., ఉ-ద : తూ.దిశకు : 23 అ॥ : 7.15 మీ. ఉ-ద : ప.దిశకు : 14 అ॥ : 4.270మీ., ప్లింత్ ఏరియా : 68 చగ.లు (లేక) 610.5 చ.అ.లు, సర్వే నెం. 876	01-11-2024	07-01-2025 నాటికి రూ.6,39,881/- చార్జీలు అదనం
4.	HL-3528	1. శ్రీ బి. మల్లికార్జున, తండ్రి : బి. క్రిష్టప్ప 2. శ్రీ బి. శ్రీనివాసులు, తండ్రి : బి. క్రిష్టప్ప, డోర్ నెం. 9/243, ఆముదాలవీధి, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : గుడేసాబ్ గారి ఇల్లు, పడమర : నారాయణస్వామి కొట్టం, ఉత్తరం : రస్తా, దక్షిణం : జికిరియ గారి స్థలము, తూ-ప : 16.5 అ॥ : 5.025 మీ., ఉ-ద : 33 అ॥ : 10.065 మీ., ప్లింత్ ఏరియా :60.5 చ.గ.లు (లేక) 544.5 చ.అ.లు, సర్వే నెం. 993/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ. 3,54,721/- చార్జీలు అదనం
5.	HL-3631	శ్రీ జోగి అనందం నవీన్ కుమార్, తండ్రి : జోగి నాగరాజు, డోర్ నెం. 1/1506, టీచర్స్ కాలనీ, పామిడి -515775.	చెక్కుబంది : తూర్పు : సందురస్తా, పడమర : జె.డి. మోహన్ రావు ఇల్లు, ఉత్తరం : కె. మీనాక్షి బాయి గారి ఇల్లు, దక్షిణం : రోడ్డు, తూ-ప : 14.50 అ॥ : 4.36 మీ., ఉ-ద : 21 అ॥ : 6.40 మీ., ప్లింత్ ఏరియా : 33.83 చ.గ.లు (లేక) 305 చ.అ.లు సర్వే నెం. 877	01-11-2024	07-01-2025 నాటికి రూ. 7,42,399/- చార్జీలు అదనం
6.	HL-3199	శ్రీమతి కె.సి. లక్ష్మీ, భర్త : కె.సి. రఘునాథ్ రావు, డోర్ నెం. 1/124, ఎద్దులపల్లి రోడ్డు, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : రోడ్డు, పడమర : ప్లాట్ నెంబర్లు. 63,64, ఉత్తరం : శంకర కదరిప్ప గారి ఇల్లు, దక్షిణం : ప్లాట్ నెంబర్లు. 69, 70, తూ-ప : 45 అ॥ : 13.725 మీ., ఉ-ద : 17 అ॥ : 5.185 మీ., ప్లింత్ ఏరియా : 85 చ.గ.లు (లేక) 765 చ.అ.లు, సర్వే నెం. 475/బి	01-11-2024	07-01-2025 నాటికి రూ. 3,16,833/- చార్జీలు అదనం
7.	HL-3291	శ్రీ టి. రామన్న, తండ్రి : టి. పక్కీరప్ప, డోర్ నెం. 1/2639/బి, నెహ్రూనగర్, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 39, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.31లో బయలు స్థలము, దక్షిణం : ప్లాట్ నెం.32, తూ-ప : 52.50 అ॥ : 16.12 మీ., ఉ-ద : 18 అ॥ : 5.490 మీ., ప్లింత్ ఏరియా : 105 చ.గ.లు (లేక) 945 చ.అ.లు సర్వే నెంబర్లు. 817/ఎఫ్, 829, 838, 839, 840, 844/ఎ, 847, 834, 835, 836, 837	01-11-2024	07-01-2025 నాటికి రూ. 3,22,743/- చార్జీలు అదనం
8.	HCL-74	శ్రీ వెంకటేసు, తండ్రి : ఎస్. వెంకటారెడ్డి, డోర్ నెం.8/249బి దగ్గరలో, శ్రీరామ్ టాకీస్, రాయల చెరువు-515408 యాడికి మం॥	చెక్కుబంది : తూర్పు : ప్లాట్: నెం.103లో చిట్టెమ్మ ఇల్లు,పడమర : ప్లాట్ నెం. 101లో అదిరెడ్డి ఇల్లు, ఉత్తరం : రంగనాథ్ గారి ఖాళీ స్థలం, దక్షిణం : రోడ్డు, తూ-ప : 30అ॥ : 9.14 మీ., ఉ-ద : 20 అ॥ : 6.09మీ., ప్లింత్ ఏరియా : 66.66 చ.గ.లు (లేక) 600 చ.అ.లు, సర్వే నెంబర్లు. 249/ఎ, 253	01-11-2024	07-01-2025 నాటికి రూ. 5,42,646/- చార్జీలు అదనం
9.	HCL-146	శ్రీమతి ఎ. సావిత్రి, భర్త : గోవిందరాజులు, డోర్ నెం. 1/114బి దగ్గరలో, బస్టాండ్ ఏరియా, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం.35, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.22, దక్షిణం : ప్లాట్ నెం. 24, తూ-ప : 54 అ॥ :16.47 మీ., ఉ-ద : 20అ॥ : 6.100 మీ., ప్లింత్ ఏరియా : 120.5 చ.గ.లు (లేక) 1080 చ.అ.లు, సర్వే నెంబర్లు. 153-బి2, 152/3	01-11-2024	07-01-2025 నాటికి రూ.18,37,549/- చార్జీలు అదనం
10	HCL-147	శ్రీమతి ఎ. నాగవేణి, భర్త : ఎ. వెంకటరమణ, డోర్ నెం. 1/114బి దగ్గరలో, బస్టాండ్ ఏరియా, పామిడి -515775	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం.34, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.23, దక్షిణం : ప్లాట్ నెం. 25, తూ-ప : 54 అ॥ :16.47 మీ., ఉ-ద : 20అ॥ : 6.100 మీ., ప్లింత్ ఏరియా : 120.5 చ.గ.లు (లేక) 1080 చ.అ.లు, సర్వే నెంబర్లు. 153-బి2, 152/3	01-11-2024	07-01-2025 నాటికి రూ.18,31,534/- చార్జీలు అదనం
11	HCL-112	శ్రీమతి సయ్యద్ షాహినా భర్త : షమీర్ బాష, డోర్ నెం. 9/508 కి దగ్గరలో రౌఫ్ కాంపౌండ్, గుత్తి ఆర్.యస్.515402	చెక్కుబంది : తూర్పు : 12 అడుగుల రోడ్డు, పడమర : సర్వే నెం. 211/ఎలోని నా సొంత స్థలము, ఉత్తరం : స్వప్న గారి ఖాళీ స్థలం, దక్షిణం : గనిసాబ్ గారి ఇల్లు తూ-ప : 43.5 అ॥ : 13.19 మీ., ఉ-ద : 35.5 అ॥ : 10.76 మీ., ప్లింత్ ఏరియా : 171.5 చ.గ.లు (లేక) 1544 చ.అ.లు, సర్వే నెం. 211/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ.12,04,230/- చార్జీలు అదనం
12	HL-3691	1.శ్రీమతి యం.బీబీ, భర్త : మహబూబ్, 2. యం. ఖాదర్ వలి, తండ్రి : మహబూబ్, 3. కె. కుర్షీద్ బేగం, తండ్రి : మహబూబ్, 4. యం. ఖాజా బీ, తండ్రి:మహబూబ్, డోర్ నెం.8/74, కరణం స్ట్రీట్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : వై .నసీమా గారి ఇల్లు, పడమర : కె. మాబున్నీ గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : మసూదమ్మ గారి ఇల్లు, తూ-ప : 11.5 అ॥ : 3.49 మీ., ఉ-ద : 32 అ॥ : 9.71 మీ., ప్లింత్ ఏరియా : 40.88 చ.గ.లు (లేక) 276 చ.అ.లు సర్వే నెం. 570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.7,10,509/- చార్జీలు అదనం
13	HL-2934	శ్రీ ఎ. రామాంజినేయులు తండ్రి : ఎ. సుబ్బయ్య, డోర్ నెం. 7/1438, జంగాలకాలనీ, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : కె. సుంకన్న ఖాళీ స్థలము, పడమర : శ్రీరాములు గారి ఇల్లు, ఉత్తరం : జి. మాధవి గారి ఇల్లు, దక్షిణం : రోడ్డు, తూ-ప : 14.50 అ॥ : 4.40 మీ., ఉ-ద : 37అ॥ : 11.38 మీ., ప్లింత్ ఏరియా : 59.61 చ.గ.లు (లేక) 914 చ.అ.లు సర్వే నెం. 582/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ.3,56,256/- చార్జీలు అదనం
14	HL-2983	శ్రీ పి. వెంకటరాముడు, తండ్రి : పి. గోవిందు, డోర్ నెం. 10/6/7, చెర్లోపల్లి,గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : రస్తా, పడమర : చిన్న అంజినేయులు ఇల్లు, ఉత్తరం : రస్తా దక్షిణం : పోతుల లాలుస్వామి గారి ఖాళీ స్థలం తూ-ప:ఉ.దిశకు 23 .75 అ॥:7.20మీ, తూ.ప:ద.దిశకు : 29.75అ॥: 9.02 మీ., ఉ-ద : 25.50అ॥ : 7.73 మీ., ప్లింత్ ఏరియా : 75.7 చ.గ.లు (లేక) 682.1 చ.అ.లు సర్వే నెం. 625	01-11-2024	07-01-2025 నాటికి రూ.59,920/- చార్జీలు అదనం
15	HL-3621	శ్రీ సయ్యద్ నిసార్ తండ్రి: యస్. జలాల్, డోర్ నెం. 2/358, కమాటం స్ట్రీట్, గుత్తి - 515401	చెక్కుబంది : తూర్పు : నజీర్ గారి ఇల్లు, పడమర : ఎ-షెడ్యూలు గారి ఆస్తి, ఉత్తరం : వంక, దక్షిణం :దాదాఖలందర్ గారి ఇల్లు, తూ-ప : 20అ॥ : 6.06 మీ., ఉ-ద : 38 అ॥ : 11.52 మీ., ప్లింత్ ఏరియా : 108.88 చ.గ.లు (లేక) 760 చ.అ.లు సర్వే నెం. 570	01-11-2024	07-01-2025 నాటికి రూ.3,07,087/- చార్జీలు అదనం
16	HL-3378	శ్రీ సయ్యద్ సత్తార్, తండ్రి: సయ్యద్ అహమ్మద్, డోర్ నెం. 1/974, జెండాస్ట్రీట్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : షాంషాద్ బేగం గారి ఇల్లు, పడమర : ఎన్.హెచ్-7 రోడ్డు, ఉత్తరం : జి. క్రిష్ణ గారి ఇల్లు, దక్షిణం : షాంషాద్ బేగం గారి మళిగె, తూ-ప : ఉ.దిశకు : 36 అ॥ 10.97మీ. తూ-ప : ద.దిశకు : 25 అ॥ : 7.62మీ.,ఉ-ద : తూ.దిశకు : 19అ॥ : 5.79 మీ., ఉ-ద :ప.దిశకు : 22 అ॥ : 6.70 మీ., ప్లింత్ ఏరియా : 69.47 చ.గ.లు (లేక), 625.25 చ.అ.లు సర్వే నెం. 570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.7,54,244/- చార్జీలు అదనం
17	HL-3231	1.శ్రీ తపెల బాలాజీ తండ్రి : హుసేనప్ప, 2. శ్రీ యం. ఖాజా తండ్రి : అబ్దుల్ నబీసాబ్, డోర్ నెం.7/1915, యస్.సి. కాలనీ, గుత్తి-515401	చెక్కుబంది : తూర్పు : రోడ్డు, పడమర : మునిసిపల్ ఆఫీస్ రస్తా, ఉత్తరం : డోర్ నెం. 7/1916లో రంగమ్మ గారి ఇల్లు, దక్షిణం : డోర్ నెం. 7/1914లో మహమ్మద్ రఫి గారి ఇల్లు , తూ-ప : 43అ॥ : 13.04 మీ., ఉ-ద : 18అ॥ : 5.16 మీ., ప్లింత్ఏరియా : 86 చ.గ.లు (లేక) 774 చ.అ.లు సర్వే నెం. 570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.6,90,320/- చార్జీలు అదనం
18	HL-3617	1.శ్రీ ఎ. జంగం గోపాల్ తండ్రి : చిన్ననారాయణ 2. శ్రీ జె. కిరణ్‌కుమార్ తండ్రి : జె. గోపాల్ 3. శ్రీ. జె.పవన్‌కుమార్ తండ్రి : జె. గోపాల్, డోర్ నెం. 10/386, చెంబులబావి స్ట్రీట్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు :వి.కె. సుజాత గారి ఇల్లు, మరియు వి.కె. లక్ష్మీదేవమ్మ గారి ఇల్లు పడమర : సందు రస్తా, ఉత్తరం : యు. తిమ్మప్ప గారి ఇల్లు, దక్షిణం : సందురస్తా, తూ-ప : 27.50 అ॥ : 8.95 మీ., ఉ-ద : 23 అ॥ : 8.34 మీ., ప్లింత్ ఏరియా : 156.93 చ.గ.లు (లేక) 1073.5 చ.అ.లు, సర్వే నెం. 570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.4,01,509/- చార్జీలు అదనం
19	HL-3270	శ్రీ యం. నారాయణ, తల్లి : యం. మస్తానమ్మ, డోర్ నెం. 7/984/ఎ, తాడిపత్రి రోడ్డు, సాయి బాబా టాకీస్, గుత్తి-515401	చెక్కుబంది : తూర్పు : నా బయలు స్థలము, పడమర : 33 అడుగుల రోడ్డు, ఉత్తరం : కె. సరోజమ్మ గారి ఇల్లు మరియు నారాయణమ్మ గారి ఇల్లు, దక్షిణం : నా ఖాళీ స్థలము, తూ-ప : 32 అ॥ : 9.78 మీ., ఉ-ద : 16 అ॥ : 4.78 మీ., ప్లింత్ ఏరియా : 56.88 చ.గ.లు (లేక) 512 చ.అ.లు, సర్వే నెం.575	01-11-2024	07-01-2025 నాటికి రూ.7,41,330/- చార్జీలు అదనం
20	HL-3416	శ్రీ వై. కరిముల్లా, తండ్రి : వై. నబీరసూల్, డోర్ నెం.1/1069,జెండా స్ట్రీట్, గుత్తి-515401	చెక్కుబంది : తూర్పు : రస్తా, పడమర : సందు ఉత్తరం : దా॥ పాండురంగయ్య గారి షెడ్డు మరియు చింతలయ్య గారి స్థలము, దక్షిణం : బషీర్ గారి ఖాళీ స్థలము మరియు ఇల్లు, తూ-ప : 37.5 అ॥ : 11.38 మీ., ఉ-ద : 31.5 అ॥ :3.18 మీ., ప్లింత్ ఏరియా : 131.25 చ.గ.లు (లేక) 1181 చ.అ.లు, సర్వే నెం.570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.16,31,841/- చార్జీలు అదనం
21	HL-2973	శ్రీమతి జె. లలితమ్మ భర్త : జె. శంకర్ డోర్ నెం. 8/1631బి గుంతకల్ రోడ్డు, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు :జె. సుమలత గారి ప్లాట్ నెం.1, పడమర : రోడ్డు, ఉత్తరం : రామాంజినేయులు గారి ఆస్తి, దక్షిణం : రోడ్డు, తూ-ప : 32.5 అ॥ : 9.86మీ., ఉ-ద : తూ.దిశకు : 33.75 అ॥ : 10.24మీ ఉ-ద:ప.దిశకు : 33.75 అ॥ : 10.24మీ., ప్లింత్ ఏరియా : 120.52 చ.గ.లు (లేక) 1080.62 చ.అ.లు, సర్వే నెం. 298/ఎ2	01-11-2024	07-01-2025 నాటికి రూ.75,634/- చార్జీలు అదనం
22	HL-3491	శ్రీ వై. మైనుద్దీన్, తండ్రి : వై. నబీరసూల్, డోర్ నెం. 1-1073, జెండాస్ట్రీట్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : అల్లాబకాష్ గారి ఇల్లు, పడమర : దౌల గారి ఇల్లు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : కరిముల్లా గారి ఇల్లు, తూ-ప : 15అ॥ : 4.55 మీ., ఉ-ద : 30 అ॥ : 9.10 మీ., ప్లింత్ ఏరియా : 50 చ.గ.లు (లేక) 450 చ.అ.లు, సర్వే నెం.570/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.15,52,201/- చార్జీలు అదనం
23	HL-3233	శ్రీ యస్.లక్ష్మీనారాయణమ్మ, భర్త : యస్. రామచంద్ర డోర్ నెం. 4/72, ఎల్లమ్మ టెంపుల్ స్ట్రీట్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : రస్తా, పడమర : జి. మురళీ మోహన్ ఇల్లు, ఉత్తరం : బ్రహ్మయ్య గారి ఇల్లు, దక్షిణం : పుల్లారెడ్డి గారి ఇల్లు, తూ-ప : 18 అ॥ : 5.64 మీ., ఉ-ద : 13అ॥ : 3.64 మీ., ప్లింత్ ఏరియా : 30 చ.గ.లు (లేక) 270 చ.అ.లు, సర్వే నెం. 570	01-11-2024	07-01-2025 నాటికి రూ.73,217/- చార్జీలు అదనం
24	HL-3125	శ్రీ మురళీమోహన్, తండ్రి : జి.కోటప్ప, డోర్ నెం.4/67, కోట, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : కోటప్ప గారి ఇల్లు, పడమర : రస్తా, ఉత్తరం : నాగయ్య గారి ఇల్లు, దక్షిణం : రంగా గారి ఇల్లు, తూ-ప : 23అ॥: 6.97 మీ., ఉ-ద : 29.5 అ॥ : 8.94 మీ., ప్లింత్ ఏరియా : 75.64 చ.గ.లు (లేక) 680 చ.అ.లు సర్వే నెం. 570	01-11-2024	07-01-2025 నాటికి రూ.94,313/- చార్జీలు అదనం
25	HL-3715	శ్రీ షేక్ నిషాద్, తండ్రి : నూర్ అలీఖాన్, డోర్ నెం. 7/1534, 35 అశానగర్, గుత్తి-515401	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం.2, పడమర : రోడ్డు, ఉత్తరం : నూర్ అలీఖాన్ గారి ప్లాట్, దక్షిణం : రంగయ్య గారి ప్లాట్, తూ-ప : 40 అ॥ : 12.14 మీ., ఉ-ద : 20 అ॥ : 6.07 మీ., ప్లింత్ ఏరియా : 88.88 చ.గ.లు (లేక) 1600 చ.అ.లు, సర్వే నెం. 577/సి	01-11-2024	07-01-2025 నాటికి రూ.16,61,126/- చార్జీలు అదనం
26	HL-3004	శ్రీ పి.బి. రామాంజినేయులు, తండ్రి:పి.బి.రంగనాయకులు, డోర్ నెం. 8/3, ఆర్.డి.టి. స్కూల్ దగ్గర, కల్లూరు -515774	చెక్కుబంది : తూర్పు : రోడ్డు, పడమర : అంజినేయస్వామి మాణ్యం, ఉత్తరం : మసూద్ గారి ఇల్లు, దక్షిణం : సత్యనారాయణ గారి ఇల్లు, తూ-ప : 39 అ॥ : 11.89 మీ., ఉ-ద : 16.75 అ॥ : 5.108 మీ., ప్లింత్ ఏరియా : 72.58 చ.గ.లు (లేక) 653 చ.అ.లు, సర్వే నెం. 186	01-11-2024	07-01-2025 నాటికి రూ.92,393/- చార్జీలు అదనం
27	HL-3356	శ్రీ పి.జి. సీతారాముడు, శ్రీపి.జి. రమేష్ శ్రీపి.జి. రఘువర్మ తండ్రి : పి.జి. నారాయణ, డోర్ నెం. 6/219,220, కల్లూరు -515774	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 63, పడమర : యల్.యస్. నారాయణ స్థలము, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెంబర్లు. 66,67, తూ-ప : 40అ॥ : 12.20 మీ., ఉ-ద : 33 అ॥ : 10.065 మీ., ప్లింత్ ఏరియా : 146.66 చ.గ.లు (లేక) 1320 చ.అ.లు, సర్వే నెం. 171/2	01-11-2024	07-01-2025 నాటికి రూ.8,36,745/- చార్జీలు అదనం
28	HL-2619	శ్రీమతి డి. కౌసల్య, భర్త : డి. శ్రీనివాసులు, డోర్ నెం. 1/31, రైల్వే స్టేషన్ రోడ్డు, గార్లదిన్నె - 515731	చెక్కుబంది : తూర్పు : ఇదే సర్వే నెం. వెంకటరెడ్డి గారి ఖాళీ స్థలము, పడమర : బండిరస్తా, ఉత్తరం : చితంబరమ్మ గారి ప్లాటు, దక్షిణం : మేస్త్రి నాయక్ గారి ప్లాట్, తూ-ప : 57 అ॥ : 17.38 మీ., ఉ-ద : 15 అ॥ : 4.57 మీ., ప్లింత్ ఏరియా : 95 చ.గ.లు (లేక) 855 చ.అ.లు, సర్వే నెం.	01-11-2024	07-01-2025 నాటికి రూ.9,32,088/- చార్జీలు అదనం
29	HL-3262	శ్రీమతి కె. హసీనా, భర్త : కె. ఇస్మాయిల్, డోర్ నెం. 20/297/ఎ2 హనుమేష్ నగర్, గుంతకల్-515801	చెక్కుబంది : తూర్పు : చాంద్ బాషా గారి ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పామిడి అల్లాబకాష్ ఇల్లు, తూ-ప : 39 అ॥ : 11.89 మీ., ఉ-ద : 13 అ॥ : 3.96 మీ., ప్లింత్ ఏరియా : 56.33 చ.గ.లు (లేక) 169 చ.అ.లు, సర్వే నెం. 435	01-11-2024	07-01-2025 నాటికి రూ.2,94,050/- చార్జీలు అదనం
30	HL-3208	శ్రీ కె.సూర్యనారాయణ రెడ్డి, తండ్రి: కె.ఓబుల రెడ్డి, డోర్ నెం. 7/1844-ఎ, మారుతి నగర్, గుత్తి -515401	చెక్కుబంది : తూర్పు : గవర్నమెంట్ స్థలము, పడమర : రోడ్డు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 189, తూ-ప : ఉ.దిశకు : 56.50 అ॥ : , తూ-ప : ద.దిశకు : 42 అ॥ : , ఉ-ద : తూ.దిశకు : 21 అ॥ :, ఉ-ద :ప.దిశకు : 33 అ॥ ప్లింత్ ఏరియా : 147.75 చ.గ.లు (లేక) 1390 చ.అ.లు, సర్వే నెం.587/2	01-11-2024	07-01-2025 నాటికి రూ.6,49,004/- చార్జీలు అదనం
31	HL-3126	శ్రీ యస్. నజీర్‌ఖాన్, తండ్రి: యస్. మహబూబ్ ఖాన్, డోర్ నెం. 16-401, ఉమానగర్, అనంతపురం-515001	చెక్కుబంది :తూర్పు : 6 అడుగుల సందు రస్తా, పడమర : చిత్ర తిమ్మప్ప గారి ప్లాటు, ఉత్తరం : బాలప్ప గారి ప్లాటు, దక్షిణం : పీట్ల చిన్నరెడ్డి గారి ప్లాటు, తూ-ప : 35 అ॥ : 10.67 మీ., ఉ-ద : 12 అ॥ : 3.72 మీ., ప్లింత్ ఏరియా : 46.66 చ.గ.లు (లేక) 420 చ.అ.లు, సర్వే నెం. 1924/3	01-11-2024	07-01-2025 నాటికి రూ.3,65,073/- చార్జీలు అదనం
32	HL-3393	1.శ్రీ పి.గౌస్ మోదీన్, తండ్రి: పి. యాసిన్‌సాబ్, 2. శ్రీమతి పి. మాబున్నీ తండ్రి : అఫీజా బీ డోర్ నెం. 4/1-633-1 ఇందిరానగర్, అనంతపురం-515001	చెక్కుబంది : తూర్పు : అఫ్రీద్ స్థలం, పడమర : సుబ్బరత్నమ్మ గారి ఇల్లు, ఉత్తరం : మాలెంబీ గారి కొట్టం, దక్షిణం : రోడ్డు, తూ-ప : 27 అ॥ : 8.19 మీ., ఉ-ద : 15 అ॥ : 4.55 మీ., ప్లింత్ ఏరియా : 45 చ.గ.లు (లేక) 405 చ.అ.లు	01-11-2024	07-01-2025 నాటికి రూ.13,14,161/- చార్జీలు అదనం
33	HL-3108	శ్రీ సి. నారాయణప్ప తండ్రి : సి. సింగప్ప డోర్ నెం. 17/813-ఎ తిలక్ నగర్, గుంతకల్ -515801.	చెక్కుబంది : తూర్పు : రామాంజినేయులు ఇల్లు, పడమర : రోడ్డు, ఉత్తరం : బ్రహ్మయ్యశెట్టి గారి ఇల్లు, దక్షిణం : హెచ్. నజీర్ గారి స్థలము, తూ-ప : 21 అ॥ : 6.40 మీ., ఉ-ద : 30 అ॥ : 9.14 మీ., ప్లింత్ ఏరియా : 70 చ.గ.లు (లేక) 1260 చ.అ.లు, సర్వే నెం. 187/ఎ1	01-11-2024	07-01-2025 నాటికి రూ.4,13,910/- చార్జీలు అదనం
34	HL-3637	శ్రీ చిన్న నారమ్మ, భర్త : ఎ. రమయ్య, డోర్ నెం. 4/98, ఎగువపల్లి గ్రామము, కల్లూరు-515774	చెక్కుబంది : తూర్పు : అవుల హనుమంతు ప్లాటు, పడమర : ప్లాట్ నెం. 16, ఉత్తరం : బి. పెద్దన్న గారి స్థలము, దక్షిణం : 20 అడుగుల రోడ్డు, తూ-ప : 33 అ॥ : 10.065 మీ., ఉ-ద : 40 అ॥ : 12.200 మీ., ప్లింత్ ఏరియా : 146.66 చ.గ.లు (లేక) 1320 చ.అ.లు, సర్వే నెం. 237/2	01-11-2024	07-01-2025 నాటికి రూ.4,42,760/- చార్జీలు అదనం
35	HL-225	శ్రీమతి జి. శైలజ, తండ్రి:జి.వెంకటరాముడు డోర్‌నెం. 17/250 యస్.యస్.పల్లి, గుత్తి ఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : సి.యస్. నారాయణ ఇల్లు, పడమర : లక్ష్మీనారాయణ ఇల్లు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : గోపాల్ గారి స్థలము, తూ-ప : 15 అ॥ : 4.55 మీ., ఉ-ద : 35 అ॥ : 10.61 మీ., ప్లింత్ ఏరియా : 58.33 చ.గ.లు (లేక) 270 చ.అ.లు, సర్వే నెం. 216/ఎ1	01-11-2024	07-01-2025 నాటికి రూ.4,11,783/- చార్జీలు అదనం
36	HL-439	శ్రీమతి టి. జరీనా బేగం భర్త : టి.పి.మహబూబ్ పీరాన్, డోర్ నెం. 19/437, హోరట్ పల్లి, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : రోడ్డు, పడమర : గురుశంకర్ ఇల్లు, ఉత్తరం : గొల్ల వెంకటేష్ ఇల్లు, దక్షిణం : కుప్పస్వామి ప్లాటు, తూ-ప : 35.5 అ॥ : 10.79 మీ., ఉ-ద : 19 అ॥ : 5.76 మీ., ప్లింత్ ఏరియా : 156.94 చ.గ.లు (లేక) 1405 చ.అ.లు, సర్వే నెం. 210	01-11-2024	07-01-2025 నాటికి రూ.20,22,731/- చార్జీలు అదనం
37	HL-423	శ్రీ యస్. నాగరాజు తండ్రి : యస్. లక్ష్మన్న, డోర్ నెం.19/1711, సుందరయ్య కాలనీ, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : వస్సూర్ సాబ్ స్థలము, పడమర : రోడ్డు, ఉత్తరం : సత్తార్ గారి ప్లాటు, దక్షిణం : నబీరసూల్ గారి ప్లాటు, తూ-ప : 27 అ॥ : 8.19 మీ., ఉ-ద : 24 అ॥ : 7.28 మీ., ప్లింత్ ఏరియా : 73 చ.గ.లు (లేక) 648 చ.అ.లు, సర్వే నెం. 203/బి1	01-11-2024	07-01-2025 నాటికి రూ.6,70,506/- చార్జీలు అదనం
38	HL-406	శ్రీ డి. చిన్న బాబు తండ్రి : డి. పెనుకొండ డోర్ నెం. 17/815 కర్నూలు రోడ్డు, గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : రమణ రావు స్థలము, పడమర : పి.వి. పుష్పలీల ఇల్లు ఉత్తరం : రంగారావు ఇల్లు, దక్షిణం : కర్నూలు రోడ్డు, తూ-ప : 30 అ॥ : 9.10 మీ., ఉ-ద : 90 అ॥ : 27.315 మీ., ప్లింత్ ఏరియా : 300 చ.గ.లు (లేక) 4722 చ.అ.లు, సర్వే నెం. 230/2	01-11-2024	07-01-2025 నాటికి రూ.28,08,043/- చార్జీలు అదనం
39	HL-407	శ్రీ యస్. అక్తర్ హుస్సేన్ తండ్రి : యస్. ఖాదర్ హుస్సేన్. డోర్ నెం. 19/658, రఫూఫ్ మకానం దగ్గర, బి.యం. వీధి, గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : ఇక్బాల్ గారి ఇల్లు, పడమర : రస్తా, ఉత్తరం : ఓబులమ్మ బయలు స్థలము, దక్షిణం : రోడ్డు, తూ-ప : 45 అ॥ : 13.68 మీ., ఉ-ద : 18 3/4 అ॥ : 5.68 మీ., ప్లింత్ ఏరియా : 91.25 చ.గ.లు (లేక) 2447 చ.అ.లు, సర్వే నెం. 209	01-11-2024	07-01-2025 నాటికి రూ.19,50,711/- చార్జీలు అదనం
40	HL-434	శ్రీమతి సి. సువర్ణ భర్త : సి. సురేష్ డోర్ నెం. 19/1693-ఎ సుందరయ్య కాలనీ, గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 48, పడమర : ప్లాట్ నెం. 50, ఉత్తరం : రస్తా దక్షిణం : ప్లాట్ నెం. 33, తూ-ప : 16.5 అ॥ : 5.00 మీ., ఉ-ద : 40 అ॥ : 12.12 మీ., ప్లింత్ ఏరియా : 73.33 చ.గ.లు (లేక) 600 చ.అ.లు, సర్వే నెం. 203/సి	01-11-2024	07-01-2025 నాటికి రూ.14,97,809/- చార్జీలు అదనం
41	HL-379	శ్రీ యం. రామ మోహన్ తండ్రి:యం. లాల్ స్వామి డోర్ నెం. 17/257 యస్.యస్.పల్లి గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 23, పడమర : ప్లాట్ నెం. 21, ఉత్తరం : రోడ్డు దక్షిణం : రోడ్డు, తూ-ప : 20 అ॥ : 6.06 మీ., ఉ-ద : 54 అ॥ : 16.38 మీ., ప్లింత్ ఏరియా : 120 చ.గ.లు (లేక) 1000 చ.అ.లు, సర్వే నెం. 215/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ.8,46,704/- చార్జీలు అదనం
42	HL-258	శ్రీమతి గొల్ల రాధ భర్త: సి.వెంకటనారాయణ డోర్ నెం. 17/546 యస్.యస్.పల్లి గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : సి. వెంకటనారాయణ ఇల్లు, పడమర : సుబ్రమణ్యం గారి ఇల్లు ఉత్తరం : రోడ్డు, దక్షిణం : రోడ్డు, తూ-ప : 21.5 అ॥ : 7.16 మీ., ఉ-ద : 35.5 అ॥ : 11.83 మీ., ప్లింత్ ఏరియా : 84.85 చ.గ.లు (లేక) 763 చ.అ.లు, సర్వే నెం. 228/బి	01-11-2024	07-01-2025 నాటికి రూ.1,97,207/- చార్జీలు అదనం
43	HL-183	శ్రీ కె. శ్రీ నివాసులు తండ్రి : కె. చెన్నప్ప డోర్ నెం. 19/1697-బి సుందరయ్యకాలనీ, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 67, పడమర : ప్లాట్ నెం. 65, ఉత్తరం : ప్లాట్ నెం. 92, దక్షిణం : రోడ్డు, తూ-ప : 16.5 అ॥ : 5.05 మీ., ఉ-ద : 40 అ॥ : 12.12 మీ., ప్లింత్ ఏరియా : 73.33 చ.గ.లు (లేక) 660 చ.అ.లు, సర్వే నెం. 203/సి	01-11-2024	07-01-2025 నాటికి రూ.62,688/- చార్జీలు అదనం
44	HL-513	శ్రీ ఉల్లసపొద రియాజుద్దీన్ తండ్రి : యు. మహమ్మద్ హుస్సేన్, డోర్ నెం. 9/1024, పాత ఆంధ్రాబ్యాంక్ దగ్గర, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : యు.యం.డి.రఫి గారి ఇల్లు, పడమర : మెయిన్ రోడ్డు, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : సొంత మళిగె, తూ-ప : 11 అ॥ : 3.33 మీ., ఉ-ద : 16.5 అ॥ : 5.0 మీ., ప్లింత్ ఏరియా : 20.16 చ.గ.లు (లేక) 182 చ.అ.లు, సర్వే నెం. 209/ఎ	01-11-2024	07-01-2025 నాటికి రూ.9,25,634/- చార్జీలు అదనం
45	HL-328	శ్రీమతి జె. శకుంతల భర్త: జె. సూర్యనారాయణ డోర్ నెం. 15/413 పత్తికొండ రోడ్డు, గుత్తిఆర్.యస్-515402	చెక్కుబంది : తూర్పు : రోడ్డు, పడమర : స్మశాన వాటిక, ఉత్తరం : రోడ్డు, దక్షిణం : జయరాముడు గారి ఇల్లు, తూ-ప : 40 అ॥ : 12.13 మీ., ఉ-ద : 18 అ॥ : 5.46 మీ., ప్లింత్ ఏరియా : 80 చ.గ.లు (లేక) 720 చ.అ.లు, సర్వే నెం. 244/ఎ2	01-11-2024	07-01-2025 నాటికి రూ.5,09,303/- చార్జీలు అదనం
46	HL-397	శ్రీ కె.సి. హనుమంతు తండ్రి : కె.సి. పుల్లన్న డోర్ నెం. 5/205 పెద్ద మసీదు వెనుక, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : గోపాల్ శెట్టి గారి ఇల్లు, పడమర : ఆదిమన్న గారి ఇల్లు, ఉత్తరం : వెంకటేష్ గారి ఇల్లు, దక్షిణం : రోడ్డు, తూ-ప : 19 అ॥ : 5.77 మీ., ఉ-ద : 28 అ॥ : 8.51 మీ., ప్లింత్ ఏరియా : 59.11 చ.గ.లు (లేక) 532 చ.అ.లు, సర్వే నెం. 243	01-11-2024	07-01-2025 నాటికి రూ.2,70,083/- చార్జీలు అదనం
47	OD-31	శ్రీ యస్. ఖదీర్ తండ్రి : ఖాజామియా డోర్ నెం. 16/552 బండిమోటు వీధి, గుత్తిఆర్.యస్.-515402	చెక్కుబంది : తూర్పు : హుస్సేన్ పీరా గారి ఇల్లు, పడమర : రస్తా, ఉత్తరం : హుస్సేన్ పీరా గారి ఇల్లు, దక్షిణం : రాబియాబీ గారి ఇల్లు, తూ-ప : 37.5 అ॥ : 11.37 మీ., ఉ-ద : 16 అ॥ : 5.0 మీ., ప్లింత్ ఏరియా : 66.66 చ.గ.లు (లేక) 600 చ.అ.లు, సర్వే నెం. 208/బి	01-11-2024	07-01-2025 నాటికి రూ.9,36,741/- చార్జీలు అదనం
48	OD-32	శ్రీ అమ్మతన్ గోవిందరాజులు తండ్రి : గోవిందరాజులు డోర్ నెం. 6/900/70 రాజీవ్ కాలనీ, గుంతకల్ - 515801	చెక్కుబంది : తూర్పు : జాన్ గారి ఖాళీ స్థలము, పడమర : 40 అడుగుల రోడ్డు, ఉత్తరం : జి.ఎ. వాసన్ గారి ఇల్లు, దక్షిణం : జాన్ గారి ఇల్లు ఐటమ్-1 : తూ-ప : 53 అ॥ : 16.15 మీ., ఉ-ద : 20 అ॥ : 6.06 మీ., ఐటమ్-2 : తూ-ప : 8.5 అ॥ : 2.59 మీ., ఉ-ద : 10 అ॥ : 3.04మీ., ప్లింత్ ఏరియా : 117.77 చ.గ.లు (లేక) 1060 చ.అ.లు, సర్వే నెం. 401	01-11-2024	07-01-2025 నాటికి రూ.9,28,984/- చార్జీలు అదనం
49	OD-33	శ్రీ యస్. కాంతరాజ్ తండ్రి:కుప్పుస్వామి సిద్దప్ప ప్రొ॥ కార్తీక్ చంచం డోర్ నెం. 1/208 ఎ.పి.జి.బి బ్యాంక్ దగ్గర, రాయలచెరువు, డోర్‌నెం. 12/3/921, విద్యుత్ నగర్, అనంతపురం-515001	చెక్కుబంది : తూర్పు : ప్లాట్ నెం. 19, డోర్ నెం. 12, పడమర : ప్లాట్ నెం. 17, డోర్ నెం. 12/3/920 ఇల్లు, ఉత్తరం : టి.యస్. నెం. 282 భూమి, దక్షిణం : 30 అడుగుల రోడ్డు, తూ-ప : 70 అ॥ : 21.33 మీ., ఉ-ద : 40 అ॥ : 12.19 మీ., ప్లింత్ ఏరియా : 311.11 చ.గ.లు (లేక) 2800 చ.అ.లు, సర్వే నెం. 278/1	01-11-2024	07-01-2025 నాటికి రూ.10,09,365/- చార్జీలు అదనం

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్ లోని రూల్-8 తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్-13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని పైన ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 31-12-2024 న స్వాధీనము చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించబడుతున్నారు. మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారామైన తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పైన తెలిపిన మొత్తం గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, గుత్తికి చెల్లించుటకు లోబడి వుంటాయి. ఇందుమూలముగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుత్తి సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా పామిడి/గుంతకల్/ఉరవకొండ పరిధిలోని గుత్తి మునిసిపాలిటి / పామిడి గ్రామ పంచాయితి మరియు గుంతకల్ మునిసిపాలిటి పరిధిలోని పైన పూర్తిగా వివరించబడినట్టి భవనం ఆస్తి యావత్తు.

తేది : 09-01-2025
స్థలం : గుత్తి

సం/- అధీకృత అధికారి
ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, గుత్తి